విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 09, డిసెంబర్ 2022

వరి రైతుల్లో 'తుఫాన్' కలవరం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : వరి సాగు రైతుల్లో మాండోస్‌తుఫాన్ గుబులు రేపుతున్నది. మండలంలోని ఆయా గ్రామాలలో రెండు రోజుల క్రితమే వరి కోతలు ప్రారంభమయ్యాయి. పంట ఉత్పత్తి చేతికొస్తున్న దశలో తుఫాన్ ప్రభావంతోనేడో రోపో వర్షాలు పడతాయన్న సమాచారంతో అన్నదాతలు కలవర పడుతున్నారు. గతేడాది కూడా పంట కోతకొస్తున్న దశలో వర్షాలు పడడంతో వరి పంట దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. పంట దిగుబడి పూర్తి కావడంతో నీటి తడులు అందించకుండా కోతల కోసం కొందరు రైతన్నలు వేచి చూస్తుండగా మరికొందరుఅక్కడక్కడ వరి కోతలను ప్రారంభించారు.మండలంలోని అబ్దుల్లాపురం, తోల్లమడుగు,చింతలాయపల్లి,తిమ్మనాయునిపేట,ఎర్రగుడి,నందిపాడు,ఉప్పలూరు, పెట్నికోట,కోరుమానుపల్లి తదితర గ్రామాలలో రైతన్నలు వరి పంటను సాగు చేశారు. ఖరీఫ్ మధ్యలో ఆగస్టు చివరన సాగు చేయడంతోనేడు పంట దిగుబడి రైతులకు అందుతున్నది. తుఫాన్ ముప్పు పొంచి ఉండడంతో కోతలకు వెళ్లాలా వద్దా అన్న సందిగ్ధంలో పడ్డారు. కోతలు కోస్తే వడ్లు తడుస్తాయేమన్న ఒకవైపు భయం వేటాడుతుండగా మరోవైపు కోత పడుకుంటే పంట దెబ్బతింటుందోమనన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. మండల వ్యాప్తంగా 654 ఎకరాలలో సాగుచేసిన వరి పంట కోతకు సిద్ధంగా ఉన్నది.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-అవుకు : గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మండల అధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీ లక్ష్మిలు అన్నారు.అవుకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎంపీడీవో అజామ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి,జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి లు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ 2023 24 సంవత్సరం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో అందరు భాగస్వామ్యంలో ఉత్సాహంగా చొరవతో పని చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.పాదయాత్ర సమయంలో గ్రామీణ సమస్యలను క్షేత్రస్థాయి నుండి తెలుసుకోవటం జరిగిందని వాటిని అభివృద్ధి చేయుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం అని అన్నారు. గ్రామీణ ప్రజల ముఖ్య అవసరాలైన రక్షిత మంచినీరు,పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు,వీధి దీపాలు, ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యం,పౌష్టిక ఆహారం,వ్యవసాయం,పశుపోషణ, నీటివనురుల సంరక్షణ సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యాచరణ చేసే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,వైస్ ఎంపీపీ రామప్ప, వ్యవసాయ అధికారి ప్రసాదరావు, పశు వైద్యాధికారిని డాక్టర్ భారతీదేవి, వైద్యాధికారి వినోద్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్ బాబు, ఈవో ఆర్డీ రామకృష్ణ వేణి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో హనీఫా, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ సుంకమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

కడప స్టీల్ ప్లాంట్ ని తక్షణమే ప్రారంభించాలి

విశాలాంధ్ర-డోన్ : కడప స్టీల్ ప్లాంట్ ని తక్షణమే ప్రారంభించాలని సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నేటి నుంచి నిర్వహించడం జరుగుతుందని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అన్నారు.గురువారం డోన్ పట్టణంలోని రామన్న భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తో పాటు నంద్యాల జిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో తరలివెళ్లి కడప స్టీల్ ప్లాంట్ సాధించుకోవడం కోసం పోరాటం నిర్వహిస్తామన్నారు.నంద్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో బయలుదేరుతున్నట్లు వెల్లడించారు. అనేకమంది ముఖ్యమంత్రులు హామీలకు శిలాఫలకాలకు మాత్రమే పరిమితమయ్యాయని, తప్ప ఇంతవరకు ఆచరణలో పనులు చేపట్టిన పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. అందుకోసమే సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్ర ద్వారా పాలకులకు కనువిప్పు కలిగి కడప స్టీల్ ప్లాంట్ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్, సహాయ కార్యదర్శి వరదరాజులు, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు వాసు, మనోహర్ పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-చాగలమర్రి : ప్రభుత్వ మద్యం దుకాణాలలో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరెంటెండెంట్ రవికుమార్రెడ్డి హెచ్చరించారు.పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. మద్యం దుకాణాల్లోని స్టాకు,రికార్డులను పరిశీలించారు. మద్యం కొనుగోలు దారులతో మద్యం దుకాణాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అధిక ధరలకు విక్రయి స్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణాల వద్ద అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవన్నారు. నంద్యాల జిల్లాలో 74, నందికొట్కూరు, ప్యాపిలి, డోన్లలో 18, కర్నూలు కార్పొరేషన్లో 14 మద్యం డిపోలు ఉన్నాయన్నారు.నిర్ణీత వేలలు పాటించి మద్యం విక్రయించాలన్నారు.ఆయన వెంట ఎక్సైజ్ సీఐ రామక్రిష్ణారెడ్డి, ఎస్సై అస్లాంబాషా,సిబ్బంది నాగరాజు,ఆంజనేయులు, విజయ్ చంద్ర ఉన్నారు.

గ్రామాల అభివృద్ధిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్ లో 2023- 24 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా తరగతులకు ఎంపీపీ హాజరయ్యారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామైక్య సంఘం సభ్యులు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలన్నారు. 29 రకాల అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు, పరిపాలన అధికారి సత్యన్న, ఏపీఎం శేఖర్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారిగా నియామకం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండల వ్యవసాయ అధికారిగా పవన్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.కోవెలకుంట్ల వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయం నందు టెక్నికల్ ఏవోగా విధులు నిర్వహిస్తున్న పవన్ కుమార్ ను మండల వ్యవసాయ అధికారిగా ప్రభుత్వం నియమించింది.మండల వ్యవసాయ అధికారినిఉన్న శారదా దేవి నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖ జెడి కార్యాలయానికి బదిలీ అయ్యారు.బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ కు విస్తరణ అధికారి నాగరాజు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

క్రీడల్లో విద్యార్థులు ప్రభంజనం

విశాలాంధ్ర - శిరివెళ్ల : కాకినాడలో జరిగిన ఫెన్సింగ్ పోటీల్లో మహమ్మద్ జమీల్ బంగారు పతకం సాధించగా నవీద్ వెండి పతకం సాధించి సత్తా చాటుకున్నారు. శిరివెళ్ల గ్రామానికి చెందిన నాయబ్ సలీం కుమారు లైనటువంటి మహమ్మద్ జమీల్,నవీద్ నంద్యాల పట్టణంలోఎల్ కేఆర్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తుండగా పాఠశాల యాజమాన్యం కాకినాడలో జరుగుతున్న క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.వచ్చిన అవకాశాన్ని ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ పోరాటపడిన కనబరిచి బంగారు పతకంతో జయకేతనం ఎగరవేశారని హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు నాయబ్ ఖలీల్ విలేకరులతో పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ పోరాటపాటిమ కనపరిచి జయకేతనం ఎగరవేసిన విద్యార్థులను జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి బంగారు పథకాలతో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, డాక్టర్ మురళి,చైర్మన్ కళ్యాణ్ తో పాటు హెల్పింగ్ హాండ్ సొసైటీ ప్రతినిధులు సైతం ప్రత్యేక బహుమతులతో అభినందించి సన్మానించడం జరిగింది. చదువుతోపాటు క్రీడల్లో మరింత పేరు ప్రఖ్యాతలు స్టేట్ లెవెల్ కప్పులు సాధించాలని పలువురు సూచించారు.

టిడిపి నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి (58) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గ్రామానికి చేరుకుని రామచంద్రారెడ్డి మృతికి సంతాపం తెలిపారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. తమను నమ్ముకున్న కార్యకర్తలకు ,కుటుంబాలకు అండగా ఉంటామని ఆమె తెలియజేశారు.అలాగే మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి బార్య శైలజ (42) మృతి చెందడంతో గ్రామానికి చేరుకొని మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రసాద్ రెడ్డి. శేఖర్రెడ్డి, రామసుబ్బయ్య, నరసింహులు, ప్రమోద్కుమార్, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీఐ రాజశేఖర రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆళ్లగడ్డ తాలూకా సీఐ రాజశేఖర రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, రెచ్చగొట్టే ధోరణి సరికాదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హితవు పలికారు. నంద్యాల జిల్లా టీడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలం జమ్ములదిన్నె గ్రామానికి చెందిన బీసీ మహిళ జ్యోతి ఒక సెంటు స్థలంలో కిరాణా షాపు పెట్టుకొని జీవనం సాగిస్తుందని, అయితే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల ప్రోద్బలంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు ముక్కుమ్మడిగా ఆమె కిరాణా షాపును పడగొట్టాలనే దుర్బుద్ధితో జెసిబితో దాడి చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. 50 సంవత్సరాల నుండి జ్యోతి కుటుంబీకుల పేరిట ఉన్న ఇంటి పట్టా, స్థలం ఆక్రమణలో ఉందనే నెపంతో కూల్చివేయాలని అధికారులు, పోలీసులు ప్రయత్నించడం దారుణమన్నారు. సమస్యాత్మక గ్రామమైన జమ్ములదిన్నెలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉండగా, ఆళ్లగడ్డ తాలూకా సిఐ రాజశేఖర్ రెడ్డి వారిని రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. అధికారులు ఒక వారం సమయం ఇచ్చి నోటీసులు ఇస్తామని తెలిపినా సిఐ రాజశేఖర్ రెడ్డి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడడం ఎంతవరకు సబబని నిలదీశారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన ఒక సీఐ ఇలా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టి మాట్లాడడం ఏమిటని నిలదీశారు. గతంలో కూడా టిడిపి కార్యకర్తలపై ధర్నా కేసు ఉండగా 30 మందిని అక్రమంగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి చివాట్లు పెట్టి వారిని వదిలి వేయడం జరిగిందన్నారు. కేవలం ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే సిఐ ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ ఆయనపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం జగన్ బీసీలను ఉద్ధరిస్తున్నారని బీసీ జయహో అంటూ సభలు, సమావేశాలు పెట్టడం కాదని ఇలా బీసీలను వేధించడం మానుకోవాలన్నారు. అందుకే తాము ఈరోజు హైకోర్టులో లంచ్ మోషన్ లో పిటిషన్ వేసి స్టే ఆర్డర్ తెచ్చుకున్నామన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-డోన్ : పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన వెలిసిన దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాలు అందరిని అలరించాయి.మూడు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలు,హోమాలు పురోహితులు శేషావలి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం బండలాగుడు పోటీలను జమ్మన్న స్వామి ప్రారంభించారు.వరుసగా తాటిమాను కొత్తూరుకు చెందిన గోదా గోపాల్ ప్రథమ బహుమతి 50 వేలు,రెండవ బహుమతి 25 హోటల్ కృష్ణమూర్తి గౌడ్, టెంకాయల శ్రీను,మూడవ బహుమతి హోటల్ ప్రతాప్ 15 వేలు అందజేశారు.మొదటి బహుమతి పి ఆర్ పల్లి గ్రామనికి చెందిన మంగలి నాగేంద్ర వృషబాలు 910 అడుగుల దూరం లాగి 50 వేల రూపాయలను కైవసం చేసుకున్నాయి. రెండో బహుమతి అదే గ్రామానికి చెందిన శివకోటి వృషబాలు 900 అడుగుల దూరాన్ని లాగి రెండవ బహుమతి 25 వేల రూపాయలను కైవసం చేసుకోగా మూడో బహుమతి అనంతపురం జిల్లా మండకోటి గ్రామానికి చెందిన గుజ్జల చెన్నప్ప వృషబాలు 754 అడుగుల దూరం లాగి 15 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి.బహుమతులను దాతలు అందజేశారు. యాంకర్ గా గిడ్డయ్య, రామానాయుడు వ్యవహరించారు. దత్తాత్రేయ స్వామి దేవాలయం కమిటి సభ్యులు రాధా మోహన్, రఘునాథరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగేంద్ర, ఈశ్వరయ్య, ప్రవీణ్, శీను, శివానందరెడ్డి, సత్యమయ్య, నడిపి, డాన్ శీను, భూషణం పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు టిడిపి తోనే సాధ్యం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని 12 వ వార్డులో ఇంచార్జి రామమూర్తి,పట్టణ కార్యదర్శి షేక్షావలి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది.వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా నిరుద్యోగ సమస్య,ప్రవాహంలా మద్యం అమ్మకాలు,ఇసుక సమస్యలు,నిత్యావసర ధరలు పెరుగుదల, గిట్టుబాటు ధరలు, రాజధాని రాజకీయాలు,వంటి ఎన్నో సమస్యలు ప్రభుత్వం గాలికొదిలేసి,కక్ష సాధింపు చర్యలు తప్ప,ఎలాంటి అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు.రాబోయే ఎన్నికల్లో తమ నేత ధర్మారం సుబ్బారెడ్డిని గెలిపిస్తే,ప్రజా సమస్యలు తక్షణమే తీర్చడమే కాకుండా,ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సమన్వయకర్త అధ్యక్షుడు ఉన్నం చంద్రశేఖర్,కౌన్సిలర్ రామ గోపాల్,లోకేష్, వెంకట స్వామి,వాణిజ్య సంఘం అధ్యక్షుడు భీమా రెడ్డి,సెటిల్ మెంట్ సత్తి,సుధాకర్, రామకృష్ణ,రాముడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ అంటే సినిమా టికెట్టా...?

విశాలాంధ్ర - నంద్యాల : ఎవరికి పడితే వారికి ఇవ్వడానికి ఎమ్మెల్యే టికెట్ అంటే సినిమా టికెట్, చాక్లెట్ కాదని మాజీ మంత్రి,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో భూమా అఖిలప్రియ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియాలో టికెట్టు ఇతరులకు ఇస్తున్నారు కదా అని విలేకరులు అడగగా ఆమెపై విధంగా స్పందించారు. రాజకీయమంటే పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని, ఆళ్లగడ్డ గాని నంద్యాల గాని ఒక బాధ్యతగా తీసుకొని పనిచేస్తేనే టికెట్ ఇస్తారని, కార్యకర్తలు, ప్రజలు భూమా మీద ఎంతో ఆశలు పెట్టుకున్నారని, వారు బ్రతికుంటే నంద్యాల, ఆళ్లగడ్డ ఎంతో అభివృద్ధి చెందేదని ప్రజలు ఆశిస్తున్నారని, ఎవరైతే నమ్ముకున్న కార్యకర్తలను, నాయకులను, ప్రజలను పట్టించుకుంటారో అటువంటి వారికే టిడిపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇస్తుంది కానీ ఎవరికి పడితే వారికి ఇవ్వరని పేర్కొన్నారు.

దిశా యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-బనగానపల్లె : దిశా చట్టం దిశా ఆప్ మరియు పోస్కో చట్టాలపై అవగాహన సదస్సు రవ్వలకొండపై గల ఆంధ్ర ప్రదేశ్ మోడల్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ నందు అమరావతి ముస్లిం మహిళ అసోసియేషన్ అధ్యక్షురాలు అయిన షేక్ రజియా అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కోడి నాగేష్ బాబు, కన్వీనర్ వైవి మల్లారెడ్డి, హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ డి నాగ స్వామి మరియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ రామలక్ష్మి విద్యార్థినీలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ జాతీయ రహదారిలోని కోటకందుకూరు మెట్ట వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రముఖ సినీ రచయిత రాజసింహకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే ఈ ప్రమాదంలో మరికొందరు గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళితే హైదరాబాద్ బంజరహిల్స్ ప్రాంతానికి చెందిన సినీ రచయిత మరియు డైరెక్టర్ రాజసింహ హైదరాబాద్ నుంచి తిరుపతికి కారులో వెళుతుండగా కోటకందుకూరు సమీపంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం తప్పించబోయి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాజసింహ ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి .అలాగే బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న వారిలో కొంత మందికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రాజసింహతోపాటు గాయపడిన వారిని 108 లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజసింహకు మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. కాగా రాజసింహ బావగారు బాగున్నారా, సరైనోడు, రుద్రమదేవి తో పాటు మరో 60 సినిమాలకు రచయితగా పని చేశారు. ఒక అమ్మాయి తప్ప సినిమాకు డైరెక్టర్ గా పని చేశారు.

'ఇదేం ఖర్మ' రాష్ట్రానికి పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి పోస్టర్ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి 12వ తేదీ నుంచి నియోజవర్గ ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఈ ప్రభుత్వం తీసుకున్నా అనా ఆలోచిత నిర్ణయాల వల్ల మన రాష్ట్రానికి కలిగి నష్టాలను ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అని నినదాంతో ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యవంతులు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కాపుర పల్లె సర్పంచ్ తులసి రెడ్డి, బొబ్బులమద్దిలేటి రెడ్డి, క్రైపే రఘునాథ్ రెడ్డి, బాలరాజు,చంద్ర పాల్గొన్నారు.

మేనేజ్ మెంట్ కోటా ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరానికి గాను మేనేజ్ మెంట్ కోటాలో ప్రవేశం పొందుటకు ఈ నెల 8,9,10తేదిలలో వివిధ కోర్సులకు అనుమతించిందని కళాశాల చైర్మెన్ డాక్టర్ జి. రామక్రిష్ణ రెడ్డి తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు శ్రీ రామక్రిష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని, మేనేజ్ మెంట్ కోటలో అడ్మిషన్స్ పొందాలనుకొనే విద్యార్థి ప్రభుత్వానికి 500/- రూపాయలు చెల్లించాలని ఫీజుతో పాటు ఇంటర్ పాస్ సర్టిఫికేట్, స్టడీ, క్యాస్ట్ సర్టిఫికేట్, ఇడబ్లుఎస్ కు అర్హులైన వారు ఇడబ్లుఎస్ సర్టిఫికేట్ తీసుకురావాలని తెలిపారు. అడ్మిషన్స్ పొందలేని వారు అపరాధ రుసుము క్రింద అదనముగా 100/- చెల్లించి 11, 12 తేదిల్లో అడ్మిషన్స్ పొందాల్సి ఉందునని కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్ జి.హేమత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి తరలిరండి

విశాలాంధ్ర - నంద్యాల : డిసెంబర్ 9న విజయవాడ బెంజ్ సర్కిల్ లోని వేదిక ఫంక్షన్ హాల్ నందు నూతన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారం చేయనున్నారని,ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిగా తరలిరండని పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పిలుపునిచ్చారు. అదే రోజు పిసిసి మీడియా చైర్మన్ గా డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మస్తాన్ వలి, జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ,రాకేష్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున పార్టీ శ్రేణులు,రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, నగర కమిటీ నేతలు,మండల కమిటీ నేతలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలకు చెందిన వారు,ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, కిసాన్ సెల్, లీగల్ సెల్, మానవ హక్కుల సెల్, లేబర్ సెల్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు,పార్టీ పెద్దలు అందరూ పాల్గొని ఈ దేశ రక్షణ కొరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర వలన దేశవ్యాప్తంగా ఒక నమ్మకం ఏర్పడిందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని రక్షించగలదని,ప్రజలకుఅండగా ఉండగలిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు.

పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టండి

విశాలాంధ్ర-పగిడాల : మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలోని స్పెషల్ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం పనులను చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి బివి రమణ తెలిపారు. గురువారం గ్రామంలోని పెద్దమనుషులతో మాట్లాడి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్చలు జరిపారు. నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హెచ్ఎం తైమూర్ భాషకు తెలిపారు. స్కూలు లో చేపట్టిన నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. వైసీపీ నాయకులు రమేష్ నాయుడు, నాగశేషులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో పట్టణంలోని అరుణోదయ యూపీ స్కూల్ విద్యార్థి ఐనియ బంగారు పతకాన్ని సాధించింది. నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాలలో నవంబరు 25,26,27 తేదీలలో రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్షిప్ పోటీలు తైక్వాండో రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగాయి. సబ్ జూనియర్ బాలికలు 26 కేజీల విభాగంలో ఐనియ పాల్గొని బంగారు పతాకం సాధించింది. గురువారం పాఠశాలలో కరస్పాండెంట్ అమీర్ భాషా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి శోభా వివేకవతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఐనీయాకు శాలువా కప్పి, అభినందించి బహుమతి ప్రధానం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలతోపాటు మార్షల్ ఆర్ట్స్ రంగంలో రాణించడం అభినందనీయమన్నారు. ముస్లిం విద్యార్థిని ఐనియ బంగారు పతకం సాధించడం అభినందనీయం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, ఆసియా, మండల ప్రభుత్వ ఖాజీ మౌలానా మహమ్మద్ సాదిక్, విద్యార్థిని తండ్రి అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కురుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి తెలిపారు. క్రీడలకు ఎంపికైన ఇర్ఫాన్ ను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నందు జరిగిన పోటీలలో శ్రీశైలం నియోజకవర్గం తరపున పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ విద్యార్థి ఇర్ఫాన్ ను, పాఠశాల పిడి చిన్నమ్మను అభినందించారు.

CHANGE OF NAME

I TOTTI MAHAMMAD GOUS (old name) S/o TOTTI KHAJA MOHIDDIN, H. No. 7/70, Nadigadda, Nandyal-518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name TOTTI MAHAMMAD GOUS (old name) TO TOTTI MOHAMMED GOUSE (new name) and known as TOTTI MOHAMMED GOUSE

ప్రజల బాధలు పట్టని ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : బాదుడే బాదుడు మినహా జగన్ సర్కార్ కి ప్రజల బాధలు పట్టవని మాజీ ఎమ్మెల్యే భూమా ఆరోపించారు. నంద్యాల పట్టణం తోట లైన్ లో భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ టీడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్, భూమాలు ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్, ఆర్టీసి చార్జీలు, నిత్యావసర ధరలు మూడు రెట్లు పెంచి సామాన్యుడి జీవనం దుర్భరంగా మార్చారని ఆరోపించారు. మస్తాన్, పి బాస్కర రెడ్డి, చంద్ర శేఖర రెడ్డి, వినయ్, బాస్కర రెడ్డి, టిడిపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఉప తహసిల్దార్ గా మహబూబ్ బాషా

విశాలాంధ్ర-రుద్రవరం: మండల డిప్యూటీ తహసిల్దారుగా మహబూబ్ భాష ను నియమించినట్లు తహసి ల్దార్ వెంకట శివ తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గా విధులు నిర్వహిస్తున్న మహబూబ్ బాషా కు డిప్యూటీ తహసిల్దార్గా పదోన్నతి కల్పించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రుద్రవరం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారన్నారు.ఆర్ఐ నాగేంద్రుడు,సిపిఐ తాలూకా కార్యదర్శి కొమ్ము భాస్కర్,ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, నరసింహులు, పలువురు ఆయనను అభినందించారు.

రైతు కాలినడక యాత్ర గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అధిక వర్షాల కారణంగా పంట వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఈ నెల 16నుంచి 20వ తేదీ వరకు జరిగే రైతు కాలి నడక యాత్ర జయప్రదం కోరుతూ తలపెట్టిన ప్రచార గోడపత్రికలను ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం లు విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా పంటవేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేసి,తక్షణమే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,నకిలీ విత్తనాల దందా పై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు ప్రధాన పంటలైన ఉల్లి,మిరప,వరి,పత్తి,వేరుశనగ,కంది,ఆముదము,జొన్న కోర్ర మొదలైన పంటలు ఇస్తారని సాగు చేశారని అన్నారు. పత్తి వేరుశనగ కంది వరి పంటలకు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర 50 వేలకు పైగా అప్పులు చేసి, పెట్టుబడి పెట్టారని అన్నారు. పంటలు ఆశాజనకంగా ఉండి చేతికొచ్చే సమయంలో అక్టోబర్ నెలలో గత 20 రోజుల నుండి అధిక వర్షాలు కురవడంతో రైతులు వేసిన పంటలు భూమిలోనే కుళ్ళిపోవడం పంట మీద మొలకలు రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు అన్నారు. దీనివల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు తీరం నష్టం జరిగినప్పటికీ వారికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని వారు అన్నారు. అందువల్ల రైతులలో తీవ్ర ఆందోళనలు చెందుతున్నారని అన్నారు.కర్నూలు జిల్లా లో నకిలీ విత్తనాల దందా ఆగడాలు ఎక్కువయ్యాయని అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలను అమ్మారని,రైతులు నకిలీ పత్తి విత్తనాలను సాగు చేశారని అన్నారు. పంట పెరిగాక కేవలం మొక్కలు మాత్రమే ఉన్నాయని, కాయలు లేవని అన్నారు. జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే నకిలీ విత్తనాలను విక్రయాలు చేస్తున్నారని,అమ్మకదారులను ప్రోత్సహించడం దుర్మార్గపు చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ బి కె లు కూడా రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాని అన్నారు.ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు 60 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని, ప్రత్తి,వేరుశనగ, కంది మొదలైన పంటలకు ఎకరాకు 40 వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని వారు అన్నారు. పంట నష్టపరిహారాన్ని అంచనా వేయడానికి

కేంద్ర పరిశీలన బృందం జిల్లాలో పర్యటించాలని, పంటల భీమా పథకం పూర్తి స్థాయిలో అమలు చేయాలని,ఖరీఫ్ సీజన్ లో రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట ఋణాలను మాఫీ చేయాలని వారు తెలిపారు. జిల్లాలో నకిలీ దందా పై ఉక్కుపాదం మోపి,రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కావున జిల్లాలో 4 బృందాలు గా ఒక బృందం ఆదోని నుండి ఆస్పరి - దేవనకొండ - కోడుమూరు- కర్నూలు, మరో బృందం మద్దికెర నుండి తుగ్గలి,పత్తికొండ, దేవనకొండ, కోడుమూరు,కర్నూలు మరో బృందం మంత్రాలయం నుండి ఎమ్మిగనూరు,గోనెగండ్ల, కోడుమూరు, కోడుమూరు, కర్నూలు,ఇంకొక బృందం కటారుకొండ నుండి కృష్ణగిరి, వెల్దుర్తి, లద్దగిరి,కోడుమూరు, కర్నూలు గా ఏర్పడి డిసెంబర్ 16 నుండి 20 తేదీల్లో జరిగే రైతు రక్షణ కాలినడక యాత్రను జిల్లాలోని ప్రజానీకం, రైతులు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. లెనిన్ బాబు,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసులు,కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈ.శ్రీరాములు,జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్,రంగస్వామి,నగర అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్,మునిస్వామి,ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగరాజు పాల్గొన్నారు.

'ఉక్కు పాదయాత్ర' చేస్తున్న రామకృష్ణకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కర్నూలు: కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు రేపటి నుంచి సీపీఐ రాష్ట్ర

కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేయకుండా ఇబ్బందులు సృష్టిస్తే హైకోర్టు లో హౌస్ మోషన్ పిటిషన్ వేసి హైకోర్టు ద్వారా పాదయాత్ర కు అనుమతి ఇవ్వడంతో హైదరాబాద్ నుంచి కడపకు పోతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కి సీపీఐ కర్నూలు నగర నాయకులు రామకృష్ణ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ కర్నూలు రైల్వే స్టేషన్‌లో శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లెనిన్ బాబు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీరాములు గౌడ్, నగర నాయకులు మహేష్, ఈశ్వర్, నాగరాజు, రాము, కుమార్, మల్లేష్, రాజశేఖర్, వెంకటేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

ఇంగలేదాహల్లో గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని ఇంగళదహాలలో గురువారం దేవేంద్రప్ప మల్లేశప్పకు చెందిన రైతుల గడ్డివాములు ఆకస్మికంగా నిప్పు అంటుకొని కాలి బూడిద అయ్యాయని బాధితులు తెలిపారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు ఆదోని అగ్నిమాపక అధికారులు అగ్నిమాపక యంత్రాన్ని తీసుకువచ్చి మంటలను ఆర్పారు లేకపోతే ప్రమాదం జరిగేదని పేర్కొన్నారు అగ్ని ప్రమాదంలో ఆర్థికంగా నష్టపోయిన రైతులను సంబంధిత అధికారులు ఆదుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-వెల్దుర్తి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ఉన్నత పాఠశాలకు చెందిన ఎం విక్రమ్ అనే విద్యార్థి కబడి యు 17 విభాగంలో జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్న తెలిపారు నవంబర్ నెల 23వ తేదీన కర్నూల్ లో జరిగిన కబడ్డీ యు 17 విభాగంలో జిల్లా పరిషత్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీ జీ. కె.బాబురావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి, గంగులపాడు గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచింది తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజల కోసం పనిచేసే పార్టీ టిడిపి అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్ ఏజెంట్ రాముడు, నాయకులు వెంకటరెడ్డి, తిమ్మప్ప, నర్సింహులు, మంచాల హనుమంతు, వెంకటేశ్, గురుస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-మద్దికెర: మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సవిత తెలిపారు. గురువారం ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధవి జిల్లా స్థాయి పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర,సత్యవతి పాల్గొన్నారు.

కాలినడక యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : భారీ వర్షాల వల్ల, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే సిపిఐ రైతు రక్షణ కాలినడక యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ పిలుపునిచ్చారు. గురువారం పెద్దకడబూరులోని సిపిఐ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే నకిలీ విత్తనాలతో రైతులు పూర్తిగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంత్రాలయం నుండి కర్నూలు వరకు ఈనెల 16 నుంచి 20 తేదీ వరకు జరుగు రైతు రక్షణ కాలినడక యాత్రకు అధిక సంఖ్యలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్దాజ్ పటేల్, తిక్కన్న, హనుమంతు, గిడ్డయ్య, ఇస్మాయిల్, పరదేశి పాల్గొన్నారు.

స్విమ్మింగ్ జిల్లా పోటీలు

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : జిల్లా సిమ్మింగ్ స్కూల్ గేమ్స్ నిర్వహించినట్లు గురువారం లక్ష్మయ్య ప్రారంభించారు సిమ్మింగ్ కోచ్ నటరాజ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మిగనూర్, చిన్నటేకూర్, పెద్దటేకూర్ తదిత స్కూల్లో నుంచి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న అండర్ 14 అండర్ 17 సిమ్మింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు కృష్ణ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన

విశాలాంధ్ర - చిప్పగిరి: గ్రామపంచాయతీలు అభివృద్ధి బాట పట్టిన పడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని మండల అధ్యక్షురాలు జూటూరు హేమలత అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయము నందు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ జూటూరు హేమలత, జడ్పీటీసీ సభ్యులు విరుపాక్షి పాల్గొన్నారు . జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెండు రోజులపాటు గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటిసి లకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పంచాయితీల అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. అప్పుడే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాట పడతాయని వారు తెలియజేశారు. పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటించి సమస్యలను గుర్తించి ఆ సమస్యలు తక్షణమే పరిష్కరించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ప్రణాళికలు ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతాయని కనుక ప్రతి ఒక్క గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, సూపరింటెంట్ సుధాకర్ రాజు, వైసిపి నాయకులు జూటూరు మారయ్య, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు , ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కోసిగి : ఈ నెల 16 నుండి 20 వరకు మంత్రాలయం నుండి కర్నూలు వరకు చేపట్టే రైతు రక్షణ కాలనడక పాదయాత్రను జయప్రదం చేయాలని మండలం సిపిఐ సహాయ కార్యదర్శి కె.ఉలిగయ్య,ఏ.ఐ.కే.ఎస్. తాలుకా అధ్యక్షులు యం.గోపాల్ , ఏఐఎస్ఎఫ్. తాలూకా అధ్యక్షులు వీరేష్ , ఏఐవైఎఫ్ తాలుకా నాయకుడు జీవన్ లు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం ముందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో కరీఫ్ సీజన్లో రైతులు ఆశ జనకాంగా పంటలు సాగు చేయడంతో, పంటలు చేతికొచ్చే సమయానికి గత అక్టోబర్ నెలలో ఎడతెరిపి లేకుండా 20 రోజులు వరుసగా వర్షాలు కురిసినందున పంటలు నీటిలో మునిగి , పూర్తిగా దెబ్బతిని కుళ్ళిపోయి రైతులు నష్టపోయారన్నారు. ఉల్లి,మిరప,పంటలకు పెట్టుబడి ఖర్చు ఎకరాకు అరవై వేలు రూపాయలు పత్తి,వేరుశనగకు ఎకరాకు నలభై వేల రూపాయలు పెట్టుబడి పెట్టినష్టపోయారన్నారు.ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,అలాగే ఖరీఫ్ సీజన్ లో తీసుకున్న బ్యాంకు రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని,పంటల భీమా పథకాన్ని పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని, నకిలీ విత్తనాలు అమ్మిన కంపెనీలు లైసెన్స్ రద్దుచేయాలని, వలసలు నివారణను అరికట్టి స్థానికంగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు, రైతులు ,ఈడిగ. రాముడు, నరసప్ప, వన్నూరు బాషా,వడ్డే గుళ్లప్ప,ఆచారి, రామదాసు,తోళ్ళ రాముడు , ఈరన్న,గువ్వల.నాగప్ప , రైతులు పాల్గొన్నారు.

కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో రాష్ట్రవ్యాప్త ఉద్యమం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని మరచిన అధికార పార్టీ తీరును నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ అబ్దుల్లా,ఆర్వీపీఎస్ రవికుమార్,అశోక్,డివైఎఫ్ఐ హుస్సేన్ బాషా, పీడీఎస్ యు మహేంద్ర,ఎన్ఎస్ యుఐ శ్రీనివాస్ యాదవ్,టిఎన్ఎస్ఎఫ్ ప్రవీణ్,డిఎస్ఎఫ్ మహేంద్ర,డిహెచ్ పీఎస్ మహేంద్ర,ప్రజానాట్యమండలి నాగరాజు,రైతుసంఘం జగన్నాథం,ఏఐవైఎఫ్ కారుమంచి,శ్రీనివాసులు సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లిఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్ బాబులి మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమను గత 15 సంవత్సరాలుగా శంఖుస్థాపన చేసి వదిలేస్తున్నారని గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి,నారా చంద్రబాబు నాయుడు,ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి అందరూ పునాది వేసినవారేనని,కానీ ఎవరూ నిర్మాణం వైపు అడుగులు వేయలేదని కేవలం ఎన్నికల ప్రచారంలో మాత్రమే ఉపయోగించుకునే ఆయుధంగా మారిందని వారు తెలిపారు.విశాఖ ఉక్కు కోసం గతంలో ఏవిధంగా అయితే బలిదానాలతో సాధించుకున్నామో ఆవిధంగా కడప ఉక్కు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం విస్తృతం చేసి కడప ఉక్కును సాధించుకుంటామని, ప్రజలను చైతన్యం చేసి అధికారంలోకి వచ్చిన వారు కేవలం పునాది రాళ్లకే పరిమితం చేయడాన్ని నిరసిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు పాదయాత్ర నిర్వహిస్తే వాటికి కూడా పోలీసులు అనుమతి మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తే వెనక్కివచ్చే

ప్రసక్తేలేదని, పోలీసులు అనుమతి మంజూరు చేసినా చేయకపోయినా పాదయాత్ర నిర్వహించే తీరుతామని, ఒకవేళ అడ్డుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ సీమగర్జన పేరుతో రాయలసీమ సమస్యలను ప్రస్తావించకుండా కడప ఉక్కు, ప్రాజెక్ట్ ల నిర్మాణం,సాగు,తాగునీరు పై చర్చించకుండా జై జగన్ నినాదాలతో సభను ముగించారని,కర్నూలులో హైకోర్టు ఏర్పాటు ను ఏ పార్టీ అడ్డుకోవడం లేదని,కేవలం ఎన్నికల కోసమే ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం విద్యార్థి,యువజన సంఘాలు కలిసి కట్టుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.దీనికోసం 12వతేదీన కలెక్టర్ కార్యాలయాల ముందు 6 పెద్దఎత్తున ఆందోళనలకు పిలుపునిచ్చామని తెలియచేస్తున్నాము.ఈ సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు శరత్ కుమార్, నగర అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్,మునిస్వామి,బన్నీ, బాబయ్య, మోహన్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు రక్షణ ఎక్కడ

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : వైసీపీ అధికారంలోకి వస్తే కులం చూడడం,మతం చూడమని నమ్మబలికి అధికారం చేతికించుకున్న తర్వాత బీసీలపై భౌతికంగా, ఆర్థికంగా దాడులు చేస్తున్నరని వైసిపి పాలకులపై టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసి కృష్ణమ్మ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లు భాస్కర్ రెడ్డి,దేవేంద్రప్ప,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,ఎల్ఎల్సీ మాజీ చైర్మన్ రామస్వామి,ఫకృతిన్,గోపాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.గురువారం మండలంలోని బైచిగేరి గ్రామంలో టిడిపి తలపెట్టిన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సందర్భంలో బీసీ వర్గానికి చెందిన బోయ వాల్మీకి లక్ష్మమ్మ,తిమ్మన్న వృద్ధ దంపతులకు జరిగిన సంఘటనపై వారు ఆరా తీశారు.గత ఆదివారం రోజున ఏర్పరచుకుంటున్నటువంటి నివాసం షెడ్డును వైసీపీ నాయకులు అధికార పార్టీ అండదండలతో కూల్చివేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఆ వృద్ధ దంపతులు గత 15 సంవత్సరాలుగా నివాసముంటున్నప్పటికీ 2014లో బోయ లక్ష్మమ్మ పేరిట తాసిల్దార్ నివాస పట్టాను ఇచ్చారని గుర్తు చేశారు. వారు ఏర్పాటు చేసుకున్న ఇంటికి పన్ను కూడా కడుతున్నట్లు వృద్ధ దంపతులు టిడిపిలో నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఇంటి పన్ను కట్టే వారమని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాల నుంచి ఇంటి పన్ను కూడా అధికారులు దురాలోచనతో కట్టించుకోవడంలేదని వాపోయారు. ఇదే ఇంటి నివాస్ స్థలానికి కరెంటు బిల్లు చెల్లిస్తున్నామని ప్రభుత్వం నుంచి అన్ని విధాల అనుమతులు ఉన్నప్పటికీ దౌర్జన్యంతో షెడ్డును కూల్చివేయడం ప్రజాస్వామ్యాన్ని అతిక్రమించినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధ దంపతులకు న్యాయం జరిగేంతవరకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కు వృద్ధ దంపతులతో కలిసి టిడిపి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి,మల్లికార్జున,పకీరప్ప, మల్లేష్,బిటి శ్రీనివాస్,బోయ రాముడు,హుస్సేన్,సాదిక్ వలి, వసీం,ఓంకార్ తదితరులున్నారు.

రైతు రక్షణ యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కోడుమూరు : ఈనెల 16నుండి 20 వరకు జరిగే రైతు రక్షణ కోసం జరిగే కాలినడక యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బి రాజు కోరారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు రాజు ఆధ్వర్యంలో రైతు రక్షణ యాత్ర కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలు ఏ ఒక్క పంట కూడా చేతికి రాలేదని,ప్రతి పంట కూడా అతివృష్టితో నాశనమయ్యాయని చెప్పారు. రైతు సంఘం నాయకులు గొల్లరాజు,రవి, చిన్నబజారి పాల్గొన్నారు.

బిటి రోడ్లకు మరమ్మత్తులు చేయించాలి

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోని పలు గ్రామాలలో బీటీ రోడ్లు అధిక వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తక్షణమే మరమ్మత్తులు చేయించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్ లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరూరు, హలిగేర, పలుకూరబండ, ములుగుందం, జొహరాపురం, ముత్తుకూరు తదితర గ్రామాల బీటీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయన్నారు. గతుకుల రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంది. గత్యంతరం లేక ఈ రోడ్డుపై ప్రయాణించిన వాహనాలు మరమ్మతులకు రావడంతో పాటు ప్రయాణించే వారి నడుము నొప్పులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ములుగుందం నుండి పలకరబండ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థులు రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కుమారస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రామచంద్ర, సురేష్, సురేంద్ర, వెంకటేశు, చందు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈశ్వర్, మండల కార్యదర్శి యువరాజు లు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు నగర పంచాయతీ వెలుగు కార్యాలయంలో నందు.సొసైటీ ఫర్ రూరల్ అండ్ డెవలప్‌మెంట్,ఎస్ ఏ ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ చైర్మన్ జే.వెంకటేశ్వర్లు కమిషనర్ జి.శ్రీనివాసులు. పాల్గొన్నారు. పారిశుద్ధ్యం శుభ్రత మొదలగు అంశాలు, బాల్యంలో సంభవించే వ్యాధుల గురించి వివరించారు. అరక్షిత త్రాగునీరు, ఆపరిశుభ్రత మరియు బహిరంగ మల విసర్జన వంటి కారణాల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని పరిశోధనాల్లో బయటపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో ఏఈ నరసింహులు,మెప్మా అధికారి సూర్యనారాయణ,వైద్య అధికారులు,ఎన్జీవో డైరెక్టర్ రజిత, దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు,ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎంను చేద్దాం

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి మనందరం ముఖ్యమంత్రిగా చేద్దామని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని జి మల్లాపురం,ఎర్రబాడు గ్రామాల్లో గడప గడప మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమ ఫలాలను అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. పథకాలకు అర్హులైన వారు ఉంటే గ్రామ సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జెడ్పీటిసి కేఈ సుభాషిని సర్పంచ్ తెలుగు శ్రీవాణి ,ఎంపిటిసి రాజేశ్వరి, తెలుగు వెంకటేష్, మల్లయ్య ,సుంకన్న, వెంకటరాముడు, మద్దిలేటి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పేరు మార్చడం తగదు

విశాలాంధ్ర-పత్తికొండ : సంక్షేమ పథకాల పేరు మార్చడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని బిజెపి రాష్ట్ర నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే నీరజారెడ్డి విమర్శించారు. గురువారం పత్తికొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చుకుని అంతా మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజల ఇబ్బందుల ను దృష్టిలో పెట్టుకొని ఉచిత బియ్యం సరఫరా చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేయడంలో పూర్తిగా విఫల కావడం జరిగిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేసి, వచ్చే సాధారణ ఎన్నికల్లో రెండు, తెలుగు రాష్ట్రాలలో కాషాయ జెండాను ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో బిజెపి నాయకులు దండి మల్లికార్జున, రామాంజనేయులు, సీసీ రంగన్న, శంకరయ్య ఆచారి, పులికొండ, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి

విశాలాంధ్ర-నందవరం : రైతులు సేంద్రియ పద్దతుల్లో వ్యవసాయం చేయాలి.ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ అన్నారు. గురువారం నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.రైతులు రసాయనాలతో కాకుండా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని అప్పుడే రైతు ఆరోగ్యం రైతు పొలం ఆరోగ్యంగా ఉంటాయి అని తద్వారా పండిన పంటకు కూడా అధిక ధర లు కల్పించే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా మొత్తం మీద నదికైర వాడి గ్రామం ను క్లస్టర్ గ్రామంగా ఎన్నుకొని రైతులకు నేల తయారీ విత్తనం నుండి పంట కోత వరకు సలహాలు సూచనలు 14 వారాల పాటు ఇస్తున్నామని,అలాగే ఈ కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు డిఆర్ సి అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు వస్తారని రైతులు ఈ అవకాశం వాడుకోవాలని తెలిపారు మండల వ్యవసాయ అధికారి స్రవంతి,గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ , విస్తరణ అధికారి సురేంద్ర, ప్రభావతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ విజయ్, రైతులు ఆయా గ్రామాల ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.